


APTEL/2015/65279

# V NEWS

TELUGU DAILY NEWS PAPER

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L.22/VNEWS/2016-18




సంపుటి : 3 సంచిక :232 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 17-02-2018 శనివారం పేజీలు :4 వెల : రూ.3/-







# పాలకులు చేసిన తప్పులకు ప్రజలకు శిక్ష:

## జనసేన అధినేత పవన్‌కల్యాణ్



**(విన్యూస్, హైదరాబాద్) :** తాను పార్టీ పెట్టడానికి ప్రధాన కారణం రాష్ట్ర విభజనలో జరిగిన అన్యాయమేనని అన్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. శుక్రవారం నిర్వహించిన 'జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ' సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఇక్కడకు వచ్చిన వారి ఉన్నంత జ్ఞానం, సబ్జెక్ట్ గానీ నాకు లేవు. కానీ, చలించే హృదయం ఉంది. తప్పు జరుగుతున్నప్పుడు దాని మూలంలోకి వెళ్లలేను కానీ, దాన్ని ఎందుకు సరిచేయరని అడగాలని ఉంటుంది. అందరూ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతున్నారు కానీ, వాస్తవాలను సరిగా చెప్పలేం. మోదీ ప్రధాని అభ్యర్థిగా ఉన్నప్పుడు గాంధీనగర్‌లో ఆయనను కలిశా. ఏదైనా సమస్య వచ్చినప్పుడు దేశం నాకు భద్రత కల్పిస్తుందనే నమ్మకంతో ప్రజలు బతుకుతారు. అలాంటిది రాష్ట్ర విభజన చేసినప్పుడు ఓ పద్ధతి, పాడూ లేకుండా మరో రాష్ట్ర ప్రజలను వెళ్లిపోండి అన్నారు. ఇక్కడ ప్రజల ప్రమేయం అస్సల్లేదు."

"పాలకులు చేసిన తప్పులకు ప్రజల్ని శిక్షించారు. దీని పర్యవసానాలు కింది స్థాయిలో చాలా దారుణంగా ఉంటాయి. నాకు ఎనిమిది ఎకరాల ఫామ్ హౌస్ ఉంది. నాకు తెలిసిన ఓ కుటుంబం 50ఏళ్ల కిందటే ఇక్కడికి వచ్చింది. వారు అందులో పనిచేస్తున్నారు. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి చనిపోయాడు. ఆ మృతదేహాన్ని ఖననం చేయడానికి తీసుకెళ్తే 'నువ్వు ఆంధ్రా వాడివి. ఇక్కడ పూడ్చడానికి వీల్లేదు' అని అన్నారు. వాళ్లకు ఏం చేయాలో తోచలేదు. నాకు తెలిసిన స్నేహితుల ద్వారా వాళ్లకు చెప్పించి అంత్యక్రియలు చేయించాను. ఇలాంటి సమస్య ప్రతీ బస్తీలో ఉంటుంది. పాలకులు చేసిన తప్పులకు పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాజకీయంగా ప్రభావం చూపేవాళ్లు బాగానే ఉన్నారు. కానీ, రోజూ పనిచేసుకుని బతికే వారు మాత్రం చాలా కష్టాలు అనుభవిస్తున్నారు. అలాంటి వాళ్లను దగ్గరుండి చూశా".

"రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా తూర్పు ఆంధ్రా నుంచి వచ్చిన చాలా మంది ఉపాధ్యాయులు ఇక్కడ ఉండిపోయారు. 'ఏరా రాష్ట్రం వచ్చినా మీ రాష్ట్రానికి పోలేదా?' అని ఎవరైనా అంటారేమోనని భయపడుతుంటామని నాతో చెప్పారు. అటు ఊరూ పోలేక, ఇక్కడా ఉండలేక రెంటికి చెడ్డ రేవడిలా అయింది మా పరిస్థితి అంటూ బాధపడేవారు. కోపాలు ఎలా వస్తాయంటే.. 'నాకు న్యాయం జరగనప్పుడు దేశంలో నేను ద్వితీయ శ్రేణి పౌరుడినా?' అన్న సందేహం కలుగుతుంది. నేను నటుడినే కానీ, జనాలతో ఎక్కువ కలుస్తా. ఆక్వా ఫుడ్ పార్క్ సమస్య వచ్చినప్పుడు అక్కడి యువత నాతో మాట్లాడారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'ప్రభుత్వాలు మా మాట వినడం లేదు. ఎవరికి చెప్పినా వాళ్లూ పట్టించుకోవడం లేదు. ఏదో ఒకసారి వినేసి వెళ్లిపోతారు. మేము అతివాదం వైపు వెళ్లాలని ఉంది' అని నాతోనే అన్నారు. అలాంటిది.. బాధ్యతతో వ్యవహరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను వెనక్కి తీసుకుంటే వచ్చే పరిణామాలు దేశ సమగ్రతకు భంగం కలిగించేలా ఉంటాయి. ప్రస్తుతం ఈ ప్రభావం మనకు తెలియదు."

"తాము వెనుకబాటుకు గురయ్యామంటూ 30ఏళ్ల పాటు చేసిన పోరాటం ఫలితమే తెలంగాణ. మాట ఇచ్చి తప్పించుకుంటే ఆ ప్రభావం నేటి జనరేషన్‌పై పడదేమో కానీ, వచ్చే తరంపై పడుతుంది. అది ఎటు దారితీస్తుందో తెలియదు. దేశ సమగ్రతను భంగం కలిగిస్తుంది. దాని వల్ల అతివాదం, తీవ్రవాదాలు పెరుగుతాయి. ఉత్తరాది, దక్షిణాది పౌరులమంటూ వీడిపోవాల్సి వస్తుంది. వేర్పాటు వాదానికి బలమైన వాతావరణం ఏర్పడుతుంది. ఇదే విషయాన్ని గతంలో భాజపా ప్రధాని అభ్యర్థిగా ఉన్నప్పుడు మోదీకి గాంధీనగర్‌లో చెప్పాను. పార్లమెంటరీ వ్యవస్థలో మాట ఇచ్చి వెనక్కి వెళ్లిపోతే బాగుండదు. 'మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేనప్పుడు చట్టాలను నేనెందుకు పాటించాలని' ప్రతీ ఒక్కరిలో తిరుగుబాటు ధోరణి వస్తుంది. ప్రాథమిక సమస్యలను పరిష్కరించకపోవడమే వేర్పాటువాద ఉద్యమాలకు ఊపిరిపోస్తుంది" అని పవన్ అన్నారు.

# చివరి త్రైమాసికంలోనే అదనపు బడ్జెట్: ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

**(విన్యూస్, విజయవాడ) :** ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో అదనపు బడ్జెట్ అడగవద్దని, ముఖ్యమైన ప్రాజెక్టులు ఏమైనా ఉంటే బడ్జెట్ లోనే పెట్టుకోవాలని, అదనపు బడ్జెట్ కావాలంటే చివరి త్రైమాసికంలోనే ఇస్తామని ఆర్థిక మంత్రి యనమ రామకృష్ణుడు అధికారులకు స్పష్టం చేశారు. సచివాలయం 2వ బ్లాక్ మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం వివిధ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను మంత్రి సమీక్షించారు. ఆయా శాఖలకు కేటాయించిన నిధులను అవసరాన్ని బట్టి ఇతర పథకాలు, ప్రాజెక్టులకు వినియోగించుకునే వెసులుబాటు ఇచ్చామన్నారు. అయితే స్థిరాస్తులకు కేటాయించిన నిధులను రెవెన్యూ ఖర్చులకు మళ్లించకూడదని ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో స్థిరాస్థి ఖర్చులు పెంచుతామని చెప్పారు. కేటాయించిన నిధులు ఖర్చు చేసిన తరువాత మాత్రమే అదనపు నిధులు అడగాలన్నారు. ప్రతి శాఖ ముఖ్యమంత్రి హామీలను, ఇంటింటికి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని, అందుకు అవసరమైన నిధులను ఇస్తామని చెప్పారు. ఈ పనులు పంచాయతీరాజ్



శాఖలో ఎక్కువగా ఉంటాయని, ఇది చాలా ముఖ్యమైన శాఖని పేర్కొన్నారు. రోడ్లు, త్రాగునీరు, భూగర్భ మురుగునీటిపారుదల పనులను పూర్తి చేయాలని చెప్పారు. పంచాయతీలు, మున్సిపాలిటీలలో అప్పటికి ఉన్న జనాభా ప్రాతిపదికన నీటి పథకాలను రూపొందిస్తారని, జనాభా పెరిగిన తరువాత ఆ పథకాలు సరిపోవన్నారు. అవి పాతబడిపోయి ప్రస్తుత అవసరాలను తీర్చలేవని చెప్పారు. అందువల్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలోపెట్టుకొని పథకాలను చేపట్టాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే పథకాలకు నిష్పత్తి ప్రకారం ఎంత ఖర్చయినా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. మానవాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామీణుల ఆరోగ్యం మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో వైద్యులు అందుబాటులో ఉంచే ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ పోస్టులను త్వరగా భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

గ్రామ పంచాయతీలలో 80 శాతం సిసి రోడ్లు పూర్తి అయినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఇనార్మేషన్ టెక్నాలజీ, కమ్యునికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఇందుకు రూ.430 కోట్లు ఖర్చయినట్లు తెలిపారు. రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి ఆలోచనన్నారు. నివాస ప్రాంతాలకు మెటల్ రోడ్లు వేసినట్లు తెలిపారు. నీటి పథకాలను భవిష్యత్ ని దృష్టిలో పెట్టుకొని 25 ఏళ్ల వరకు పెరిగే జనాభా అవసరాలను దృష్టిలోపెట్టుకొని రూపొందిస్తున్నాట్లు వివరించారు. ఐటీ విభాగంలో వచ్చే ఏడాది కొత్త ప్రాజెక్టులు చేపడుతున్నామని, అలాగే జీఎస్టీ, విద్యుత్, ఉత్పత్తి ఇన్సెంటివ్స్ వంటి రాయితీలు ఇవ్వవలసి ఉన్నందున అదనపు నిధులు కేటాయించాలని మంత్రి కోరారు. ఫాన్స్ కాన్ వంటి అయిదు అంతర్జాతీయ సంస్థలు రానున్నట్లు తెలిపారు. తిరుపతిలో ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని లోకేష్ చెప్పారు.

# గుంటూరు జీజీహెచ్‌లో మంత్రి కామినేని తనిఖీలు

**(విన్యూస్, గుంటూరు) :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్య శాలలో సెల్ ఫోన్ వెలుతురులో శస్త్ర చికిత్స చేసిన ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాస్ శుక్రవారం స్వయంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్య శాలను సందర్శించి విచారణ చేపట్టారు.

ఈ సందర్భంగా మంత్రి డా. శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రి డాక్టర్స్ సెల్ ఫోన్ ఘటనపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ అందిన వెంటనే విచారణకు డి.యం.ఈ ను ఆదేశించడం జరిగిందన్నారు. నేరుగా వచ్చి పరిశీ లిస్తేనే పూర్తి వివరాలు తెలుస్తాయని తాను రావడం జరిగిందన్నారు. కుక్క దాడిచేయగా గాయపడిన మహిళకు జీజీహెచ్ లో శస్త్ర చికిత్స చేస్తున్న సందర్భంలో కరెంట్ కట్ అవ్వడం జరిగిందని ఆరోజు రెండవ శనివారం అయినందున కరెంట్ సప్లయి నాలుగు సార్లు ఆగినట్లు ఆయన చెప్పారు. కరెంట్ కట్ అయిన సమయంలో జనరేటర్ ఉన్నప్పటికి ఆపరేషన్ ధియేటర్ లో ట్రిప్ అయ్యి కరెంట్ పోగా ఐదు నిమిషముల వ్యవధిలో



లోపంను సరిచేయడం జరిగిందని మంత్రి వివరించారు.

ఈ ఘటనపై డి.ఎమ్.ఈ ప్రాథమికంగా దర్యాప్తు చేయడం జరిగిందని, పూర్తి నివేదిక అందిన తరువాత బాధిదతులపై చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రిలో ఈ ఘటన ఏలా జరిగింది అనే అంశంపై విచారాణకు ఆదేశించామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆసుపత్రిలో ఆపరేషన్ ధియేటర్ చాలా బాగున్నదని, ఈ ఆపరేషన్ ధియేటర్ ను రూ.30 లక్షలతో కొత్తగా ఆధునీకరించడం జరిగిందని, ఆపరేషన్ ధియేటర్ లోని లైట్ల విలువ రూ.15 లక్షలు ఉంటుందని మంత్రి తెలియజేసారు. ఆపరేషన్ ధియేటర్ లో రెండు పడకలు ఉన్నాయని, గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో మొత్తం 25 ఆపరేషన్ ధియేటర్స్ గలవని చెప్పారు. ఈ ఆపరేషన్ ధియేటర్స్ కు 'నాబ్' అక్రిడేషన్ కోసం కూడ దరఖస్తు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కుక్క దాడి ఘటనలో గాయపడిన మహిళను మంత్రి పరామర్శించారు.

# కావేరి జలవివాదంపై సుప్రీంకోర్టు తీర్పు

**(ఢిల్లీ) :** దశాబ్దాల పాటు సాగుతున్న కావేరీ నదీ జలాల వివాదంలో కరా?టకకు అనుకూలంగా తీర్పు వచ్చింది. తమిళనాడుకు 177.25 టీఎంసీల నీటిని మాత్రమే విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం కీలక తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో కర్ణాటకకు అదనంగా 14.75 టీఎంసీల నీరు మిగలనుంది.

కావేరీ జలాలపై తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా వివాదాలు చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. దీంతో ఈ వివాదాలను పరిష్కరించేందుకు కేంద్రం కావేరీ జల వివాద పరిష్కార ట్రైబ్యునల్(సీడబ్ల్యూడీటీ)ని ఏర్పాటుచేసింది. ఈ ట్రైబ్యునల్ 2007లో తీర్పు



చెప్పింది. కావేరీ జలాలను 740 టీఎంసీలుగా లెక్కించి.. తమిళనాడుకు 419 టీఎంసీలు, కర్నాటకకు 270 టీఎంసీలు, కేరళకు 30 టీఎంసీలు, పుదుచ్చేరికి 7 టీఎంసీలు కేటాయించింది. అయితే ఈ తీర్పును వ్యతిరేకిస్తూ తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు వేర్వేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దీంతో విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం నేడు తీర్పు వెలువరిచింది.

# విజయవాడలో బౌద్ధ విహారం ఏర్పాటుకు కృషి: మంత్రి భూమా అఖిల ప్రియ



**(విన్యూస్, విజయవాడ):** విజయవాడ నగరంలో బౌద్ధ విహారానికి పర్యాటక శాఖ కృషి చేస్తుందని మంత్రి భూమా అఖిల ప్రియ హామీ ఇచ్చారు. బుద్ధుడి శాంతి బోధనలు మానవాళికి ఎంతో అవసరమన్నారు. విజయవాడ నగరంతో పాటు అమరావతి, భట్టిప్రోలు, ఘంటశాల వంటి క్షేత్రాలకు బౌద్ధుల రాక పెరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో మంత్రి భూమా అఖిల ప్రియతో బౌద్ధ గురువు ధమ్మధజ భంతేజీ, విజయవాడ బుద్ధ విహార ప్రతినిధి గోళ్ళ నారాయణరావు తదితరులు సమావేశమయ్యారు. దుష్ట శిక్షణ, సంహారం కన్నా, దుష్టుల్లో పరివర్తన తేవడం మిన్న అని, అదే బౌద్ధ ధర్మం అని ధమ్మధజ భంతేజీ పేర్కొన్నారు. విజయవాడలో బౌద్ధ ధర్మానికి విస్తరించడానికి బుద్ధ విహారం ఏర్పాటు చేయాలని, దీనికి కావాల్సిన స్థలాన్నిపర్యాటకశాఖ తరఫున కేటాయించాలని ధమ్మధజ భంతేజీ, గోళ్ల నారాయణరావు మంత్రి అఖిల ప్రియను కోరారు. బుద్ధుడి బోధనలతో ముద్రించిన సద్ధర్మ ఉపోస్త క్యాలండర్ ను మంత్రి అఖిల ప్రియ ఆవిష్కరించారు. బుద్ధ ధర్మ సంఘం తరఫున నరేంద్ర నాథ్ మంత్రికి కాలమ సూక్తం, ధర్మావరణం, సమ్మావాచ పుస్తకాలను బహూకరించారు.

# ఎంపీ శివప్రసాద్ వినూత్న నిరసన



**(విన్యూస్, తిరుపతి) :** ఏపీ విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కి ఇస్తామని పేర్కొన్న హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చిత్తూరు ఎంపీ శివప్రసాద్ తిరుపతిలో వినూత్నంగా నిరసన తెలిపారు. తిరుమల శ్రీవారి సాక్షిగా ఇచ్చిన మాటను ప్రధాని మోదీ నిలబెట్టుకోవాలని కోరారు. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తారకరామ స్టేడియంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి ఆయన మద్దతు తెలుపుతూ చెవిలో పూలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్వీయూ నుంచి తారకరామ స్టేడియం వరకు ప్లకార్డులతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



# 3వ, 10వ, 37వ, 42వ వార్డులలో చంద్రన్న బీమా అందించిన మున్సిపల్ చైర్మన్



**(విన్యూస్, మచిలీపట్నం) :** ఉదయం స్థానిక 3వ వార్డులో ఈడే వెంకటేశ్వరమ్మ సహజ మరణం చెందడంతో కుటుంబ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ చంద్రన్న బీమాలో తక్షణ సహాయం క్రింద రూ.5,000/- అందించారు, తదుపరి అదేవిధంగా 10వ వార్డులో పీటా కృష్ణాంజనేయులు సహజ మరణం చెందడంతో వారి కుటుంభ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ చంద్రన్న బీమాలో తక్షణ సహాయం క్రింద రూ.5,000/- అందించారు. తదుపరి అదేవిదంగా 37వ వార్డు లో కొడాలి ఝాన్సీ సహజ మరణం చెందడంతో కుటుంబ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ చంద్రన్న బీమా తక్షణ సహాయం క్రింద రూ.5,000/- అందించారు. తదుపరి అదేవిదంగా 42వ వార్డులో గోలగాని సూర్యనారాయణ సహజ మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ చంద్రన్న బీమా తక్షణ సహాయం క్రింద రూ.5,000/- అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు వారి కుటుంబ సభ్యులు సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన వారికి కనీసం దహన సంస్కాములు, కర్మకాండలు చేసుకునేందుకు కూడా డబ్బులేక చాలా ఇబ్బంది పడుతున్నారని, అటువంటి వారికి చంద్రన్న భీమా ఎంతో భరోసా ఇచ్చిందన్నారు. అన్ని ప్రభుత్వ పథకాలు పట్టణమంతా ప్రజలకు సకాలంలో అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగా "చంద్రన్న భీమా" లబ్ధిదారులకు వెంటనే తక్షణ సహాయం అందించడం, పై పేర్కన్న వారిలో ఈడే వెంకటేశ్వరమ్మ, కొడాలి ఝాన్సీ గార్లు 50 సం॥లలోపు వారైనందున రూ.2,00,000/- అందుతుందని తెలియజేశారు. తదుపరి మిగిలిన మొత్తం లబ్దిదారుల ఖాతాలోకి నేరుగా చేర్చడం జరుగుతుందన్నారు. "చంద్రన్న భీమా" పేదలకు దీమా కల్పించిందన్నారు, అసంఘటిత కార్మికులకు కేవలం రూ.15/- కల్పించబడిన "చంద్రన్న భీమా" వారి జీవితాలకు చక్కటి భరోసా కల్పించిందన్నారు. ఈ కార్యక్రమములో చైర్మన్ తో పాటు 3వ వార్డు కౌన్సిలర్ శీలం జయ వెంకట చంద్ర మారుతీ ,37వ వార్డు కౌన్సిలర్ లంకా సూరిబాబు , 10వ వార్డు ఇంచార్జి మేక్ అమీర్, 3వ వార్డు ఇంచారి పద్మనాభుని శే'ఖర్, ధనికొండ శ్రీనివాస్, 42 వార్డు ఇంచార్జి గండికోట అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తికి ఘన నివాళులు



**(విన్యూస్, మచిలీపట్నం) :** సర్కిల్‌పేట వాస్తవ్యులు పాలకుర్తి సూర్య వరప్రసాద్ (66) శుక్రవారం ఉదయం మృతి చెందారు. అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్ & ప్రొఫెషనర్స్ అసోసియేషన్), వైజ్‌మెన్ క్లబ్ ఆఫ్ మచిలీపట్నం అధ్యక్ష పదవులు నిర్వహించారు. లక్ష్మీ నృసింహ సోమయాజి సమాజం, వాసవీ వృద్ధాశ్రమం, బ్రహ్మసమాజం, తదితర సంఘములలో పాలకవర్గ సభ్యులుగా విధులు నిర్వహించుచున్నారు. పలువురు ప్రముఖులు, మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్‌తో సహా భౌతికకాయాన్ని చూసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఘనంగా నివాళులర్పించారు.

# నాయకత్వ శిక్షణ శిబిరానికి బయలుదేరి వెళ్ళిన టిడిపి నాయకులు




**(విన్యూస్, మాచర్ల) :** మాచర్ల నియోజక వర్గం నుండి నర్సరావుపేటకు నాయకత్వ శిక్షణ శిబిరానికి తరలివెల్లుతున్న నాయకులు కార్యకకర్తలకు మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి, యాగంటి మల్లిఖార్జునరావులు జెండా ఊపి ప్రారింభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకత్వ శిక్షణ శిబిరంలో కార్యకర్తలు, నాయకులు నేర్చుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వారు ఎంతో శ్రద్ధగా శిక్షణ తీసుకొని మెరుగైన వారుగా తయారుకావాలని ఆకాంక్షించారు. ముందుగా ఆయన తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వేసవిలో అ్ను గ్రామాలకు తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తాము ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి అన్నారు. ప్రజల కల అయిన వరికపూడిసెల పూర్తి చేస్తాము ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు, ఆయన ప్రతిపాదనలు సిద్ధం చేయిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, వేముల దుర్గ, వీరస్వామి యాదవ్, కళ్యాణి, కండె శివపార్వతి, కొమెర రమణ, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, అల్, గట్ల కోటిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సాంబిరెడ్డి, జలీల్, పుల్లారెడ్డి, వెంకటయ్య, జక్క నరసింహారావు, కొండలు, చెన్నయ్య, నాగేశ్వరరావు, రవి శేఖర్, దుబ్బకుల ప్రసాద్, రంగయ్య, వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న డ్రైనేజీలు, పట్టించుకోని అధికారులు



**(విన్యూస్, పెడన) :** రామలక్ష్మీ వీవర్స్‌కాలనీలో డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. గత వారం రోజుల నుండి డ్రైనేజీలో మురుగునీరు రోడ్లపైకి, ఇళ్ళలోకి వచ్చి, విపరీతమైన దుర్గంధం వెదజల్లుతుందని అంటున్నారు. కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలలో మురుగునీరు రావడంతో విద్యార్థులు, చిన్నారులు వాసన భరించలేక పోతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు. దక్షిణ తెలుగుపాలెం వెళ్ళే రోడ్డులో కలంకారీ పరిశ్రమలు ఉండటం వల్ల మురుగునీరు దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఒక ప్రక్క విపరీతమైన దోమల వల్ల రాత్రి వేళల్లో నిద్రపట్టడం లేదని, ఈ మురుగునీటి వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని అధికారులు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు వెంటనే స్పందించాలని, లేకపోతే మున్సిపాలిటీని ముట్టడిస్తాయని అంటున్నారు.

# హాస్టల్లో అక్రమాలు జరిగితే సహించేది లేదు - శ్రీనునాయక్



**(విన్యూస్, కైకలూరు):** సాంఘీక సంక్షేమ హాస్టల్లో ఎటువంటి అక్రమాలు జరిగినా సహించేది లేదని కైకలూరు తహశిల్దార్ శ్రీనునాయక్ అన్నారు. శుక్రవారం ఆటపాక బాలికల హాస్టలుని తహశిల్దార్ శ్రీనునాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు తనిఖీ చేసి స్టాకు పరిశీలించారు. విద్యార్ధిని విద్యార్ధులకి అందుతున్న వసతులు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్ధులు భోజనం రుచి చూశారు. తల్లిదండ్రులని వదలి అదికారులనే తల్లిదండ్రులుగా కొలుస్తున్న చిన్న పిల్లలని అక్కున చేర్చుకోవాలని ఆయన అదికారులని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్ధులే రేపటి భవిష్యత్తు నిరేణేతలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదికారి సుబ్రమణ్యం, బాబి, తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో త్రాగునీటి సమస్య పై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మున్సిపల్ చైర్మన్

**(విన్యూస్, మచిలీపట్నం) :** ఉదయం స్థానిక 10వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు, త్రాగునీరు వాసన రావడం పట్ల పలువురి ఫిర్యాదుల మేరకు పురపాలక సంఘ ఫిట్టర్లను పిలిపించి తనిఖీ నిర్వహించారు. వార్డులో ప్రతి వీధిలో గల ప్రజలను వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణములో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు ప్రతి వీధికి త్రాగునీరు పైపులైన్ల ద్వారా అందించేందుకు 8 కొత్త రిజర్వాయర్లను నిర్మాణం చేయడం జరుగుతుందని, వాటికి అనుసంధానంగా అన్ని వార్డులలో త్రాగు నీరు అందించేలా పంపింగ్ మెయిన్ లను రిజర్వాయర్ల వద్ద నుండి ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్ని వార్డులలో పూర్తి శుద్ధి చేయబడిన నీరు అందేలా చూడాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

**(విన్యూస్, మచిలీపట్నం) :** సాయంత్రం పట్టణ బి.జె.పి కార్యాలయలో విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీ కృష్ణదేవరాయల జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. రాయలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వక్తలు, పార్లమెంట్ , అసెంబ్లీ కన్వీనర్లు, కూనపరెడ్డి శ్రీనివాస్, పంతం గజేంద్ర, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ చోడిశెట్టి బాలాజీ, సీనియర్ నాయకులు ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, ఎస్‌టి సెల్ జిల్లా కన్వీనర్ చలంచర్ల పద్మరాజు, యర్రంశెట్టి వెంకట రత్నం (పాలకొల్లు శ్రీకృష్ణ దేవరాయ సాంస్కృతిక కేంద్రం) తదితరులు ప్రసంగించారు. శ్రీకృష్ణదేవరాయలు, తన రాజ్యానికి అన్నివిధాలా సుస్థిరత కలుగజేసి ప్రజారంజకంగా చక్కని పరిపాలన చేసాడు. ఆయన కవిగా అనేక గ్రంథాలు "ఆముక్తమాల్యద" రచించాడు. ఆయన ఆస్థానంలో అష్టదిగ్గజాలైన అల్లసాని పెద్దన, తెనాలిరామకృష్ణలతో 8మంది కవులు, పండితులను పోషించాడు. తెలుగు భాషపై రాయలుకు ప్రేమ ఉండేదని, తెలుగు భాషను "దేశ భాషలందు తెలుగు లెస్స" యని చెప్పాడు. ఈ కార్యక్రమంలో నాయకులు ఘంటా సతీష్ , బోడ్డు సునీల్, తలాటం పద్మావతి,వీర్లకృష్ణ (ఓబిసి జిల్లా కన్వీనర్) సంధ్యారాణి, అంజనాదేవి, గణేష్, శేషయ్యనాయుడు, కూనపరెడ్డి సుబ్బయ్యనాయుడు, రంగా, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలలో ప్రతిభ సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

**(విన్యూస్, మాచర్ల) :** పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురాజి అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో స్థాయిలో జరిగే ఈ క్విజ్ పోటీలలో జిల్లా నుండి అన్ని స్కూళ్ళ విద్యార్థిని విద్యార్థులు పాల్గనటం అందులో కృష్ణవేణి టాలెంట్



స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటడం ఎంతో సంతోషమన్నారు. విద్యార్థులు అమూల్య, నేహా, పవన్‌లు మొదటి స్థానంలో గెలుపొంది రూ. 7116 నగదు బహుమతి సాధించారు. 4వ స్థానంలో అనిల్, వీరాంజనేయులు, రంగనాయకులు, 5వ స్థానంలో మణికంఠ, వరుణ్‌తేజ్, చంద్రశేఖర్‌లు గెలుపొందారన్నారు. వీరికి ఎమ్మెల్యే స్వీట్సు తినిపించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, మంగ్లానాయక్, ప్రతినిధులు రామకృష్ణ, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

# 27 నుండి బాలాజీ బ్రహ్మోత్సవాలు

**(విన్యూస్, అన్నపురెడ్డిపల్లి):** మండల కేంద్రంలో గల మహిమాన్విత పుణ్యస్థలంలో వేంచేసి ఉన్న బాలాజీ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 వ తారీఖు నుండి ప్రారంభం కానున్నాయని ఈలయ ఈ.వో శ్రీనివాసు తెలిపారు,వివరాలలోకి వెళితే ఈ నెల 27 వ



తారీఖు నుండి మార్చి4 వ తారీఖు వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని మార్చి 1వ తారీఖు పౌర్ణమి నాడు రాత్రి 10 గంటలకు స్వామి వారి కళ్యాణం జరుగుతుందని అదే రోజు 7గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.

# అనుమానస్పద కేసు నమోదు

**(విన్యూస్, ముసునూరు) :** మండలంలోని కాట్రేనిపాడు గ్రామానికి చెందిన ఉప్పులూరి సుబ్బారావు కూతురు ఉప్పలూరి ప్రశాంతి అనే అమ్మాయి గత నెల28వ తేది నుంచి కన్పించడంలేదని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆమెతండ్రి ఫిర్యాదు. . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పలూరి ప్రశాంతి ని అదే గ్రామానికి చెందిన సోంగా బాబురావుకు 10 సంరాలు క్రితం వివాహం చేసాను .వారికి ఇద్దరు మగ పిల్లలు ,అయితే గత నెల 28 న మీము అందరం కలిసి చర్చికు వెళ్ళగా మా అమ్మాయి ప్రశాంతి మాత్రం ప్రాణం బాగాలేదని ఇంటి దగ్గర వుంది. మీము చర్చికు వెళ్ళీ వచ్చి చూడగా ఆమె కన్పించక పోవడంతో ,ఇప్పడు వరకు మాకు తెలిసిన గ్రామాలు వెతికనా దొరకగాపోవడంతో శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఉప్పులూరి సుబ్బారావు తెలపగా ,ఎస్సై కె.శివనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

# అగ్నిబాధితులకు చేయూత



**(విన్యూస్, మచిలీపట్నం) :** లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరుపున తాళ్ళపాలెం అగ్నిబాధిత కుటుంబాలకు శుక్రవారం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ 40,000 ఖరీదు చేసే వితరణ అందించారు. ఉప్పాడకు చెందిన అగ్నికుల క్షత్రియులు 21 కుటుంబాలు అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయినారు. బాధిత కుటుంబాలకు దుప్పట్లు చీరలు, లుంగీలు, బియ్యం, బ్రెడ్లు, కూరగాయలు, నిత్యావసరవస్తువులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాలకు యుద్ధప్రాతిపదికన పక్కాఇళ్ళు నిర్మించి ఆదుకోవాలని లంకిశెట్టి బాలాజీ జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల సంఘ రాష్ట్ర కార్యదర్శి బలగం శ్రీనివాసరావు, జిల్లా బి.సి సంఘనాయకులు గడ్డం రాజు, యుటిఎఫ్ నాయకులు అమ్ముల నాగరాజు, లంకిశెట్టి సంతోష్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**(విన్యూస్, విజయపురిసౌత్) :** శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ వార్ల కళ్యాణ మహోత్సవాన్ని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఆడెపు గోవిందస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగినట్లు తెలిపారు. తెల్లవారు ఝాము నుండే భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం 11గం॥లకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిపారు. మధ్యాహ్నం 12.30గం॥లకు భక్తులకు అన్నదానం, అనంతరం 3గం॥లకు స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం జరిపారు. ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు గోవిందస్వామి తెలిపారు. సాయంత్రం 8గం॥లకు తెనాలికి చెందిన కళాకారులచే బ్రహ్మంగారి నాటకం, చింతామణి, సత్యహరిశ్చంద్ర నాటకాలు ప్రజలు వందలాదిగా పాల్గన్నారు.

# న్యూటన్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**(విన్యూస్, విజయపురిసౌత్) :**మాచర్ల మండలంలోని అలుగురాజుపల్లి గ్రామంలో న్యూటన్స్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్‌లో వ్యక్తిత్వ వికాసం మెలువలు పై గురువారం అవగాహన కల్పించారు. హైదరాబాద్‌కు చెందిన నాగప్రసాద్ లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌గ్రహీత కళాశాలకు చెందిన మొదటి రెండవ సంవత్సరం విద్యార్థులకు సాంకేతిక రంగంలో విజయం సాధించాలంటే ప్రాథమిక అంశాలకు సృజనాత్మకత జోడించి అచర నియమమైన పరిష్కారాలను సాధించాలు సూచించారు. నేర్చుకున్న పరిజ్ఞానం జీవితంలో సమస్యల పరిష్కారాకి మియోగించే శక్తి ముఖ్యము తెలుసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కె నాగార్జునరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, సురేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గన్నారు

# ఘనంగా నిత్య సహాయ మాత 52వ వేడుకలు

**(విన్యూస్, మాచర్ల) :** పట్టణంలో రింగురోడ్డు లోని ఆర్‌సిఎం చర్చి ప్రాంగణంలో నిత్యసహాయమాత 52వ మహోత్సవం సందర్భంగా దివ్యబలిపూజను గుంటూరు మేత్రాదిపతి చిన్నాబత్తిన భాగ్యయ్య నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల కిందట పట్టణంలో నిర్వహించిన చర్చి ద్వారా వేలాది మంది ఆ తల్లిదీవెనలు పొందుతూ కష్టనష్టాలకు ఓర్చుకుంటూ అనారోగ్యాల నుండి విముక్తులవుతున్నారు ఏసు ప్రభు బోధనలు ప్రపంచాకి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపించిన మార్గంలో పయుంచి శాంతి తోటి వారి పట్ల అభిమానంతో ఉంటూ సమాజ్ను మరింత ముందుకు తీసుకెళ్ళడం ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యం కావాలు గుంటూరు పీఠాధిపతి డా॥ చిన్నాబత్తిన భాగ్యయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి విచారణ గురువు పెట్ల మరియదాసు, నిత్యసహాయ మాత దేవాలయ కమిటీ సభ్యులు సుందరరాజు, జక్కిరెడ్డి మర్రెడ్డి, చిన పాపిరెడ్డి, శౌరిరాజు, తిరుమలరావు, అల్లం రాయపరెడ్డి, రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించేది లేదు

**(విన్యూస్, వెల్దుర్తి) :** మండల పరిధిలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునేది లేదు ఎస్‌ఐ శ్రీహరి శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పేకాట, నెంబర్లాట, మట్కా, సట్కా, గుట్కా కల్తీ సారా తయారీ, బెల్టుషాపులు, దొంగతనాలు, వివాహేతర సంబంధాలు వంటి ఇతర చట్ట వ్యతిరేకమైన పనులు ఎవరు చేసినా ఒదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వారికి చట్టపరంగా శిక్ష పడుతుందన్నారు. ఏడుగురు పేకాటాడుతున్నట్లు సమాచారం అందుకొని ఏడుగురి అరెస్టు చేసినట్లు తెలిపారు. కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

# బ్యాంకర్లుతో మండల స్థాయి అధికారుల సమావేశం



**(విన్యూస్, ముసునూరు) :** 2017-2018 సంవత్సరం లో ఎస్టీ ,ఎస్సీ ,బీసీ , మైనార్టీల కార్పోరేషన్‌ల రుణాల పై అవగాహన సమావేశం ఎంపిడిఒ కె.పార్థసారధి ,ఈఒపిఆర్‌డి ఫి.శంకరరావు ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు . ఈ సమావేశంలో పశువైద్యులు మాజీ జె.డి మల్లిపెద్ది మదు సూధనరావు ,ప్రస్తుత మండల వైద్యులు వెంకటచేతన్య లు రైతులతో మాట్లాడుతూ ఒరిస్సా గెదలకు మాత్రమే ప్రభుత్వం సబ్సిడి రూపంలో ఆందించడం వల్లన అవి మన రాష్ట్రంలో మనుగడు కష్టమని ,అలాగే బ్యాంక్ అధికారులతో రైతులకు సబ్సిడి రూపంలో వచ్చే రుణాలు కావున వాటిని త్వరగా మంజూరు చేయ్యాలని కోరారు. ఈ సమావేశంలో సుమారు 90మంది రైతులు హాజరైరు.

# 395 అవార్డులు సాధించిన డాక్టర్ పన్యారం



**(విన్యూస్, మచిలీపట్నం) :** మచిలీపట్నానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పన్యారం సాంబశివరావు అమెరికా దిబ్లూయాండర్-కేరళ విశ్వజనత అంతర్జాతీయ అవార్డులు, కేరళ సావిత్రి భాయి పూలే - కర్ణాటక శాంతి ఎడ్యుకేషనల్ జాతీయ అవార్డులతో 4 అవార్డులు గోల్డ్‌మెడల్స్ పొందారు. ఇప్పటికి 395 అవార్డులను సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో 2 అవార్డులుగా డాక్టర్ పన్యారం అమెరికా ది బ్లూ యాండర్ ప్రతిభా పురస్కారంను, కేరళ వైద్యరత్నం సంస్థతో జ్ఞాపికను, స్వర్ణపతకాన్ని అందుకున్నారు. కేరళ విశ్వజనత ట్రస్ట్ ప్రతిభా పురస్కారంతో జ్ఞాపికను,స్వర్ణపతకాన్ని అందుకున్నారు. జాతీయస్థాయిలో 2 అవార్డులుగా డాక్టర్ పన్యారం కేరళ హిందూస్థానీ కళారి సంఘ్‌తో సావిత్రిభాయి పూలే అవార్డును విద్యారంగంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా సర్టిఫికెట్ రెండు జ్ఞాపికలను అందుకున్నారు. కర్ణాటక శాంతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌తో లిటరేచర్ అవార్డును సర్టిఫికెట్‌తో స్వర్ణపతకాన్ని అందుకున్నారు. రెండు అంతర్జాతీయ, రెండు జాతీయ నాలుగు అవార్డులతో గోల్డ్ మెడల్స్ పొందిన డాక్టర్ పన్యారంను పట్టణ ప్రముఖులు సాహితీవేత్తలు అభినందించారు.

# అత్యంత వైభవోపేతంగా ప్రారంబమయిన పెద్దింటి అమ్మవారి ఉత్సవాలు
## పెద్దింటి అమ్మవారి దయవల్లే ఇంతటివాడినయ్యా- జయమంగళ

**(విన్యూస్, కైకలూరు) :** కైకలూరు మండలంలోని కొల్లేటికోటలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి వార్షిక మహోత్సవాలు శుక్రవారం అత్యం వైభవెపేతంగా ప్రారంభమయ్యియి. కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ జయమంగళ వెంకటరమణ ఉత్సవాలు ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొల్లేటి పెట్టింటి అమ్మ దయ వల్లే నేను ఇంతటి వాడినయ్యానని ఆయన అన్నారు. ఒరిస్సా నుండి పొట్టచేతపట్టుకొని ఇక్కడ జీవనం సాగించడానికి వచ్చిన వడ్డి కులస్థులకి పెద్దింటి అమ్మవారు ఇలవేల్పని వారికి పెద్దింటి అమ్మవారు కాపాడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ఆలయ కార్యనిర్వహణాదికారి ఆకుల కొండలరావు మాట్లాడుతూ భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. ఎండ వేడిమి పెరిగితే త్రాగునీటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నెల 27 వ తేదీన జలదుర్గ గోకర్ణేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహజంచడానికి పండితులు నిర్ణయించారని ఆ కార్యక్రమం నిర్వహణకి కావలసిన అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. ఆదివారం పెద్దింటి అమ్మవార్ని దర్శించుకోవడానికి భక్తులు అదిక సంఖ్యలో వస్తారని అంచనా వేస్తున్నామని దానికి తగ్గట్లు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆకుల కొండలరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కైకలూరు జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఎంపిపి బండి సత్యవతి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుత్రినాధరాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యపరాజు గుర్రాజు, తదితరులు హాజరయ్యారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను పరిశీలించిన ఎంపిడిఒ



**(విన్యూస్, ముసునూరు) :** సాంఘిక సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థునిలకు ఎటువంటి ఆ సౌకర్యం లేకుండా మంచి భోజన వసతి కల్పించాలని ఎంపిడిఒ కె.పార్ధసారధి పేర్కున్నారు .శుక్రవారం మండలకేంద్రమైన స్థానిక గ్రామంలో వున్న బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన బియ్యం ,కూరగాయాలు ,ఆయిల్ ప్యాకెట్లు ,తదితర వస్తువులను గూడౌన్ కు వెళ్ళీ పరిశీలించారు. నాణ్యమైన ఆహారం మేను ప్రకారం వేడివేడిగా ఆందించాలన్నారు. అదేవిధంగా రికార్డులను పరిశీలించారు.

# ఫుడ్‌కార్పోరేషన్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ నాయకులు



**(విన్యూస్, మునునూరు) :** మండలంలోని 16 గ్రామాల్లో రేషన్ షాపుల్లో ఎటువంటి ఆవకతవలు జరగకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి మురళీ కోరారు. శుక్రవారం మండల రేవిన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ కె.బి.సీతారామ్ ,ఎంపిడిఒ కె.పార్ధసారధి ల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పార్టీ నాయకులతో ఫుడ్‌కార్పోరేషన్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పిల్లి మురళీ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో రేషన్ కార్డులు లేనివారికి రేషన్‌కార్డులు ఇవ్వాలని ,అలాగే రేషన్ తీసుకునే సమయంలో వేలుముద్రలు పడకా చాలా ఇబ్బందిలు ఎదుర్కుంటూన్నారని తెలిపారు. అదేవిధంగా హాటల్లో ఆహార పదర్థాలు పైన నిఘా పెట్టి వినియోగదారులకు మంచి ఆహార పదర్థాలను ఆందించాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మెరవనేని రమేష్ , జడ్పటిసి చిలుకూరి వెంకటేశ్వరరావు ,ఎంపిపి మల్లిపెద్ది విజయ మదుసూధన రావు లు ,దేవినేని ధలారాం ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుళ్ళపూడి రాముడు , ఈఒపిఆర్‌డి పి.శంకరరావు ,ఆర్ఐ మరియన్న ,తదితరులు పాల్గొన్నారు.


**V స్మార్ట్ యాడ్స్**

**అమ్మబడును**
మచిలీపట్నం సర్కిల్‌పేట తూర్పు ఫేస్‌లో డో.నెం:28/534-2 లో 135చ॥గ॥ల్లో గల రేకుల షెడ్డు భాగం అమ్మకంనకు కలదు.
సంప్రదించండి :
7981437447
9494764649

**TOLET**
మచిలీపట్నం, జిల్లా కోర్టు సెంటర్, సాయిబాబా గుడి ఎదురు రోడ్డు, భాష్యంస్కూల్ దగ్గర తూర్పు ఫేస్ రోడ్డు కలిగి సుమారు 600 SFT విస్తీర్ణం కలిగిన మూడు అంతస్తుల కమర్శియల్ బిల్డింగ్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు.
9347576464
9247820490

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097

**అమ్మబడును**
మచిలీపట్నం చిలకలపూడి మార్కెట్ సెంటర్‌లో (రింగ్ 4రోడ్ల కూడలి) 96చ॥గలల్లోని 3 అంతస్థుల వ్యాపారానికి అనుకూలమైన భవనం అమ్మకంనకు కలదు. మొత్తంగా కాని విడిగా కాని(ఫస్ట్‌ఫ్లోర్, సెకండ్‌ఫ్లోర్, థర్డ్ ఫ్లోర్) విడిగా అమ్మబడును.
సంప్రదించండి: డా॥కొమ్మినేని సాయికృష్ణ
9393912146

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు
సంప్ర: 9848667347

**రీ సేల్...ఫ్లాట్స్**
మచిలీపట్నం జ్యూయలరీపార్కు ఎదురురోడ్డులో ఉన్న 100అడుగుల బైపాస్‌రోడ్‌కి అనుకుని ఉన్న 150 ఫ్లాట్స్ గల మెగా వెంచర్‌లో రీ సేల్‌కు ఫ్లాట్ అమ్మకంనకు కలదు. 200చ॥గ॥ల ఫ్లాట్ చ॥గ॥ 5,000/-లకే
సంప్రదించండి:
సూరత్తునాగశ్రీనివాసు
9246732573

**స్థలం అమ్మబడును**
మచిలీపట్నం జనశక్తి నగర్ భాస్కరపురంలో 216 చ॥గల దీర్ఘ చతురస్రాకారములో గల మూడువైపులా ప్రహరీగోడ, అన్ని వైపులా ఇళ్లు కలిగిన స్థలం అమ్మబడును.
సంప్రదించండి:
9618492473
9247793692

**కావలెను**
పార్ట్‌టైమ్ వంటమనిషి
మచిలీపట్నం జిల్లా కోర్టు వెనక నాన్‌బ్రాహ్మిణ్ కుటుంబానికి పార్ట్‌టైమ్ వంట మనిషి(వచ్చి వెళ్లిపోయే) కావలెను.
సంప్రదించండి:
9291900201

**TOLET**
మచిలీపట్నంమెయిన్‌రోడ్‌లో ఫస్ట్‌ఫ్లోర్ మొత్తం అద్దెకు ఇవ్వబడును. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు షాపులు విడిగా అద్దెకు ఇవ్వబడును.
సంప్రదించండి:
మినర్వా ప్రెస్
మరియు
శ్రీ మయూరి బుక్‌స్టాల్
సెల్:9291801110
7702743695
08672-220218

**LIVE FISH**
షణ్ముఖ లైవ్ ఫిష్
మచిలీపట్నం ఫైర్ స్టేషన్ పక్కరోడ్‌లో లైవ్ ఫిష్... అమ్మకం...అమ్మకం బొచ్చెలు, రాగండి చేపలు తూకం ప్రకారం అమ్మబడును.కొరమేనులు లభించును. ప్రతి ఆదివారం ఉదయం 6-3ని॥ల నుంచి లభించును. చేపలు తయారు చేయువారు అక్కడే లభించును. ఆర్డర్‌పై సప్లై చేయబడును.
సంప్ర: 9247420336

**LOANS**
HOME LOANS
BUSINESS LOANS...
PLEASE CONTACT:
9399936609

**వి స్మార్ట్ యాడ్స్**
కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
సంప్రదించండి
9848667347

**అమ్మబడును**
మచిలీపట్నం సమీపంలో తూర్పు ఫేస్ స్థలం 330చ॥గల స్థలం అమ్మకంనకు కలదు. చ॥గ రూ.4,000/-లు మాత్రమే. రేటు బార్గెనింగ్ కలదు. పోర్టు సీలింగ్‌లో లేదు.
సంప్రదించండి:
9291900201


# విడవలూరులో ఇసుక టాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

**(విన్యూస్, విడవలూరు) :** విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో ఇసుక టాక్టర్లను గ్రామస్థులు అడ్డుకున్నారు. ఇసుక టాక్టర్లు పెన్నానది నుండి ఇసుక లోడుతో అతివేగంగా వెలుతున్నాయి. మార్గమధ్యంలో అతివేగంతో గేదెలను, స్తంభాలను ఢీకొని ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు. పార్లపల్లి లో ఇసుక టాక్టర్లు అతివేగంతో వెళుతూ అదే గ్రామానికి చెందిన హాజరత్ అనే రైతు గేదెను ఢీకొని వెళ్ళిపోయారు. దీంతో స్థానికులు ఆగ్రహించి గ్రామం గుండావెళుతున్న ఇసుక టాక్టర్లను అడ్డుకున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు. గేదెను ఢీకొన్న టాక్టర్ ఎవ్వరిది ఆనేది చెప్పాలాన్నారు. గేదె రైతుకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# 18న గంగాధర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌరాణిక నాటక ప్రదర్శన కార్యక్రమం

**(విన్యూస్, నెల్లూరు) :** గంగాధర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం సందరరేగా నెల్లూరు నగరంలోని టౌన్‌హాల్ లో 18న పౌరాణిక నాటక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అమరావతి కృష్ణరెడ్డి తెలిపారు. ట్రంక్ రోడ్డులోని అమరావతి హెూటల్ ఛాంబర్‌లో విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్బంగా కార్యక్రమం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడారు. శ్రీ వినాయక నాట్య మండలి చే సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన కార్యక్రమం జరుగుతుందన్నారు. నాటక కళాకారులు, ప్రేక్షకులు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నెల్లూరు గంగాధర్‌రెడ్డి, కళాకారుడు రాజు, కళాభిమాని సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు సెయింట్ జోసెఫ్ బాలికోన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్-మనక్-2018 విద్యావైజ్ఞానిక ప్రదర్శన

**(విన్యూస్, నెల్లూరు) :**నగరంలోని సెయింట్ జోసెఫ్ బాలికోన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్-మనక్-2018 విద్యావైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. గురువారం ఉదయం జరిగిన ఈకార్యక్రమానికి నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, ప్రముఖ శాస్త్రవేత్త జగదీష్,ఎస్‌సిఇఆర్‌టి ప్రొఫెసర్ లక్ష్మీవాట్స్, ప్రొఫెసర్ హారతి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ పరిశీలకురాలు జంషి, జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యుల్ హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యుల్ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో 437 నమూనాలను తయారుచేయటం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మార్కుల కోసం చదవకుండా జ్ఞానసమపార్జన కోసం చదవాలన్నారు. ప్రదర్శనలో విద్యార్థులు ఆవిష్కరించిన అనేక ప్రాజెక్టులు పలువురిని అకర్షించాయి.విద్యార్థి దశలోనే దేశ ప్రయోజనాలను ఆశించి ప్రదర్శించిన కొన్ని ప్రాజెక్టులు మేధావులు సైతం ఆలోచింపచేశాల ఉన్నాయి. వీటిలో కొన్ని కాలుష్యనివారణ, మొక్కల పెంపకం, బయో గ్యాస్, స్వచ్ఛభారత్, వ్యవసాయ సాగు, పారిశ్రామిక విధానం ఉన్నాయి. అనంతరం సంస్కృతిక కార్యక్రమలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు చేయూత

**(విన్యూస్, నెల్లూరు) :** ఇటీవల మృతి చెందిన ఐదు మంది జర్నలిస్టు కుటుంబాలకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా ఒక్కొక్క కుటుంబానికి 20వేలు చొప్పున రూ. లక్ష అందజేశారు. శుక్రవారం నగరం లోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏపీయూడబ్ల్యూజే ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు ఏపీయూడబ్ల్యూజే ఆర్థిక సహాయం చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, జర్నలిస్టులు తదితర్లులు పాల్గొన్నారు.

# వైభవంగా గండవరంలో తెప్పోత్సవం

**(విన్యూస్, కోవూరు) :** కోవూరు నియోజకవర్గంలోని గండవరంలో శ్రీ గంగా పార్వతి సమేత ఉదయ కాళేశ్వర దేవస్థానంలోమహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా తెప్పోత్సవం వైభవంగా జరిగింది. ఉభయకర్తగా గౌతమి స్కూల్ డైరెక్టర్ అరుణ, రాజశేఖర్ లు వ్యవహరించారు. ఈ సందరరేగా శివపార్వతులను వివిధ రకాల పరిమళ పుష్పాలతో అలంకరించారు. భక్తుల శివనామ స్మరణలతో తెప్పోత్సవం ఘనంగా జరగింది. తెప్పోత్సవం తిలకించడానికి తండోపతండాలుగా భక్తులు తరలివచ్చారు. సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా సినీ గాయకులచే పాటకచేరి, కూచిపూడి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. సినీ గాయకురాలు కల్పన, కూచిపూడి డాన్సర్ నదియా పాల్గొని పాటలతో, నాట్యాలతో అలరించారు. ఈ కార్యక్రమములో వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ మాలకొండయ్య, ఈవో మల్లిఖార్జున్‌రెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేయ్యేద్దు
## ఓట్ల కోసం పార్టీలు డ్రామాలడుతున్నాయ్
## ఏపీ అభివృద్ధికి కేంద్రం బాధ్యతగా పనిచేస్తుంది
## రాష్ట బీజేపీ నేతలతో చర్చించండి.. మిత్ర పక్షానికి సురేష్‌రెడ్డి విజ్ఞప్తి



**(విన్యూస్, నెల్లూరు) :** రాష్ట్రంలోని ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేయవద్దని ఏ పార్టీ అయిన సరే ప్రజలకు వాస్తవాలు తెలపాలని, ఓట్ల కోసం పలు పార్టీలు డ్రామాలడు తున్నాయని మీ డ్రామాలను ఏపీలోని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బీజేపీపై చేస్తున్న విమర్శలను బీజేపీ రాష్ట ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి తిప్పికొట్టారు. శుక్రవారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట విభజన అనంతరం కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఏపీలో 24గంటలు విద్యుత్ ఇస్తున్న ఘనత కేంద్రందేనన్నారు. అదేవిదంగా ఎఈడీ బల్బులు, ట్రాన్స్‌పార్మర్‌లు రూ. 6.84లక్షల గృహాలను కేంద్రం ఏపీకి మంజూరు చేసిందన్నారు. ఈ రోజుకైన టీడీపీని మా మిత్రులుగానే భావిస్తున్నామన్నారు. దుగరాజపట్నం పోర్టుతో ఎలాంటి అభ్యంతరం లేదని షార్ సెంటర్ అధికారులు తెలుపుతున్నారని, ఎన్నూరు పోర్టుకు లేని అభ్యంతరం దుగరాజపట్నంకు ఎందుకు ఉంటుందని కావాలనే దుగరాజపట్నం పోర్టును నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దుగరాజపట్నం పోర్టు నిర్మాణం కోసం ఆనాడు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నేడు చింతామోహన్, ఎంపీ వరప్రసాద్‌లు పోరాడుతూనే వున్నారన్నారు. అయినా దుగరాజపట్నం పోర్టుపై టీడీపీ నేతలు పట్టించుకోవడం లేదన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు నిర్ణయాల వల్ల నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని, జన్మభూమి కమిటీని రద్దు చేయండని లేదంటే ప్రజల తిరుగుబాటుకు గురికావల్సి వస్తుందని టీడీపీకి మిత్ర పక్షంగా ఈ విషయాన్ని చెబుతున్నామన్నారు. పింఛన్లు, గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణంలో జన్మభూమి కమిటీ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఇది మీకే నష్టమన్నారు. పై విషయాలపై టీడీపీ నేతలు సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. కాంగ్రెస్ నుండి టీడీపీ వలస వచ్చి సీఎం వద్ద చేరి లేనిపోని మాటాలతో సీఎంనే తప్పుదారిపట్టిస్తూ వాళ్ళు అందినకాడికి దోచుకుంటున్నారన్నారు. గోదావరి, కృష్ణా నదులలోని ఇసుకను బెంగుళూరుకు తరలిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారన్నారు. రాయపాటి సాంబశివరావు, గళ్ళ జయదేవ్‌లను పెట్టుకొని ఈ నాటకాలు ఆడుతున్నారని అలాంటి కాంగ్రెస్ నుంచి వచ్చిన నేతలను దూరంగా పెట్టండన్నారు. ఎత్తులు డ్రామాలకు మా వద్ద సమాధానం వుందని బీజేపీ ఇప్పటికి మిత్రపక్షంగానే కొనసాగాలనుకుంటుందన్నారు. ఎవరికి భయపడేది లేదని మాకు వ్యూహాలు ఉన్నాయన్నారు. ఏపీని అన్ని విధాలుగా అభివృద్ది చేసేందుకు కేంద్రం బాధ్యతగా పనిచేస్తుందన్నారు. వికేంద్రీకరణ ద్వారా అభివృద్ది చెందాలన్నారు. రాయలసీమ అభివృద్ధిలో తీవ్రంగా నష్టపోతుందని నాలుగు సంవత్సరాలు అయిన నెల్లూరు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రత్యేక హెూదా అంటూ రాజీనామాలు డ్రామాలు ఆడుతున్నారని ఎవరు రాజీనామాలు చేసిన ఒరిగేది ఏమి లేదని మీ మాటలకు ఏపీ ప్రజలు మోసపోయేందుకు సిద్ధంగా లేదన్నారు. కేంద్రం నాబార్డు ద్వారా పోలవరంకు నిధులు ఇస్తున్నారన్నారు. ఏపీలో రాజకీయాలు వెడేక్కాయని బీజేపీ రాష్ట్రానికి సంబంధించి కేంద్ర విషయాలను చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. నాడు కాంగ్రెస్ యేతర పక్షాలుగా తాము ఉన్నామని నేడు బీజేపీ, బీజేపీ యేతర పక్షాలుగా రాజకీయాలు మారాయని దీంతో మాపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని సురేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మిడతల రమేష్, మొద్దు శ్రీనివాసులు, పనబాక కోటేశ్వరరావు, తాటిబోయిన కొండయ్య, నారాయణ, కే. భాస్కర్, వై. రాజేష్, సునీల్ రెడ్డి, సాయి, రత్నం, వేణు, కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దాడులు చేసే వారిని శాశ్వతంగా జైళ్ళలో పెట్టాలి - రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



**(విన్యూస్, నెల్లూరు) :** దేవుడి మనస్సును తగులబెట్టిన వంత్ చాందసులను మానవరాక్షసులుగా అభివర్ణించి, దాడులు చేసే వారిని శాశ్వతంగా జైళ్ళలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బైబుల్ కాల్చివేతకు నిరసనగా ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మానవ జాతిలో వారు ఉండేదానికి అర్హులు కాదన్నారు. దురదృష్టం టటీవల భారతదేశంలో మైనార్టీలకు మీద దాడులు పెరిగిపోతున్నాయన్నారు. బైబిల్ అయినా, ఖురాన్ అయినా, భగవద్గీత అయినా సర్వమానవాళి శ్రేయస్సును ఆకాంక్షిస్తుందన్నారు. ఎవరి మత విశ్వాసాలు వారివేనన్నారు. ఒకరి మత విశ్వాసాలను మరొకరు గౌరవించుకుంటూ, అటాక్ నుంచి కటక్ వరకు, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించిన సువిశాల భారత భూమిలో మనమందరం కూడా భారతీయులమేనని, కులాలు, మతాలు వేరైనా మనమందరం భారతీయులమేనన్న భావనతో ముందుకు సాగితే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా నా ఆంక్షలను, ఆలోచనలను తెలియజేస్తున్నాని తెలిపారు. క్రైస్తవ సోదరులకు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అన్ని రకాలుగా అండగా ఉంటానన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి చేయాలంటే నింధితులు భయపడేవిధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చా రవి, ఆల్ ఇండియా ట్రూ క్రిష్టియన్ కౌన్సిల్ సభ్యులు కె. రవీంద్ర, పి. మోసెస్, రఘు, సుధీర్ బాబు, ఎన్. ఆశీర్వాదం, డా॥ దినకర్, వి. సుధాబాబు, వి. వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 279 వ జయంతి ఉత్సవాలు



**(విన్యూస్, అన్నపురెడ్డివల్లి) :** మండల కేంద్రంలో లంబడిల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 279 వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని గ్రామ కమిటి భాస్కరాపురం ప్రధాన కార్యదర్శి తేజావత్ వస్రాం నాయక్ గ్రామ ప్రజలకు సమావేశం కావాలని పిలుపునిచ్చారు.

# 10సవర్లు బంగారాన్ని అపహరించిన గుర్తు తెలియని మహిళ

**(విన్యూస్, తడ) :** ముగ్గురు మహిళలు నిద్రిస్తుండగా 10సవర్లు బంగారన్ని గుర్తు తెలియని మహిళా అపహరించినట్లు తెలియవచ్చింది. స్థానికుల వివరాల మేరకు శుక్రవారం మండలంలోని వేనాడు దర్గా వద్ద ఇరకం చెందిన ముగ్గురు మహిళలు నిద్రిస్తుండగా మత్తు మందు చల్లి 10సవరులు బంగారాన్ని గుర్తు తెలియని మహిళ అపరించింది. ఈ విషయాన్ని స్థానిక తడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసునమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# అనారోగ్యానికి గురైన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి



**(విన్యూస్, హనుమాన్‌జంక్షన్) :** అనారోగ్యానికి గురైన నిరుపేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నారని బాపులపాడు మండల తెలుగు దేశంపార్టీ ప్రెసిడెంట్ వీరమాచినేని సత్యప్రసాద్ అన్నారు. పెరికీడు గ్రామంలోని ముగ్గురు నిరుపేదలకు వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఒక లక్షా 65 వేల రూపాయలను శుక్రవారం ఉదయం బాధితులకు అందించారు. ఈ సందరరేగా వీరమాచినేని మాట్లాడుతూ మీ అందరకు కు అండగా ఉండేందుకు గన్నవరం శాసన సభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ అందిస్తున్న సేవలు కృషి మరువలేనిదని అన్నారు. పెరికీడు గ్రామానికి చెందిన తాడి సత్యనారాయణ కు ఒక లక్ష రూపాయలు,తాడి కనకలక్ష్మి కి 30 వేలు,వెలగపల్లి సంపూర్ణ కు 35 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేశం పార్టీ ప్రెసిడెంట్ సింగవరపుఅనారోగ్యానికి ప్రసాద్,తాడి లక్ష్మణ్ బాబు,గొట్టాపు ప్రవీణ్,తాడి కృష్ణమోహన్,వెలగపల్లి రంగారావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాదరణకు గురైన యువతుల కోసం ప్రజ్వల హోమ్



**(విన్యూస్, హనుమాన్‌జంక్షన్) :** హనుమాన్ జంక్షన్ జె.ఎం.జె.కాలేజీ ఆవరణలో ఉన్న నిరాదరణకు గురైన యువతుల కోసం ఏర్పాటు చేసిన' ప్రజ్వల 'హోమ్ లో మహిళల కుట్టు మిషన్ల కోసం ప్రముఖ డాక్టర్ కడియాల రామారావు 14 వేల రూపాయలు విరాళం నిర్వహకురాలు సిస్టర్ ట్రిస కు ఎస్ఐ సతీష్ చేతుల మీదుగా అందజేశారు. బౌషత్ లో మరింత సహాయం చేస్తానని ఇటువంటి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరితో పాటు ప్రభుత్యంపై ఉందని డాక్టర్ కడియాల అన్నారు.ప్రజ్వల హోమ్ నిర్వహిస్తున్న తీరుతెన్నులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకాని అరుణ, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ముద్రణా రంగం సమస్యలు పరిష్కరించాలి




**(విన్యూస్, విజయవాడ) :** ముద్రణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుకొనుటకు రేపు ముద్రాపక మహాసమ్మేళనం జాతీయస్థాయి మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్ సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి సాంబశివరావు అన్నారు. గాంధీనగర్ లోని ప్రింటర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది. అందులోభాగంగా ఆయన మాట్లాడుతూ ప్రింటర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందులో అతి ముఖ్యమైనది కరెంటు పెంపుదల అన్నారు. ఇతర రాష్ట్రాలలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రింటర్లకు అధికంగా కరెంటు చార్జీలు పెంచటంతో గతంలో యూనిట్ 4 రూపాయలు ఉన్నది కాస్తా ఇప్పుడు 8 నుండి 10 రూపాయలు దాటిందన్నారు. అరుణోదయ ప్రింటర్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు యస్ వి రాజశేఖర్ మాట్లాడుతూ పెరిగిన ఈ కరెంటు ఛార్జీలతో రాష్ట్రంలో ని ముద్రణా రంగాల్లోని వారు పరిశ్రమలను కొనసాగించలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రభుత్వం స్పందించి ప్రింటర్ల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞాప్తి చేశారు. సమస్యల పరిష్కరనికై రేపు మంగళగిరి లోని హాయ్ ల్యాండ్ లో జరుగుతున్న జాతీయస్థాయి ముద్రాపక మహాసమ్మేళణం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ జి రవీంద్రబాబు, పివిజి భాస్కర్, సెక్రటరీ తిరుమలేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ యమ్ గోపాల కృష?, కె.జె. చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితేనే ఫలితం: ప్రధానమంత్రి నరేంద్రమోడి



**(విన్యూస్, పొన్నూరు) :** కష్టపడితేనే ఫలితం దక్కుతుందన్న విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తెరగాలని ప్రధానమంత్రి నరేంద్రమోడి విద్యార్థులకు సూచించారు. ఢిల్లీ నుంచి శుక్రవారం పరీక్షా ప్యార్చో కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలంటే ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాసనాలు వేసేందుకు కేటాయించాలన్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతి ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానమంత్రి ప్రసంగాన్ని విద్యార్థులకు వినిపించారు. శ్రద్ధద్వారా చదివితేనే సరస్వతి అబ్బుతుందన్నారు. ప్రస్తుతం పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థుల్లో ఒత్తిడి అధికమయ్యే అవకాశం ఉన్నందున ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను చైతన్యపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# స్థల పరిశీలన



**(విన్యూస్,పొన్నూరు) :** మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో డంపింగ్‌యార్డు నిర్మాణానికి శుక్రవారం అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ప్రతి గ్రామంలో డంపింగ్‌యార్డులను ఏర్పాటు చేసి చెత్త నుంచి సంపదను సృష్టించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీని ద్వారా గ్రామ పంచాయితీకి ఆదాయం సమకూరుతుందని ఈఓపిఆర్డీ సిహెచ్ రామచంద్రరావు తెలిపారు. దీని నిర్మాణానికి రూ. 5.70లక్షలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి సేంద్రియ ఎరువులను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామినేని శ్రీనివాసరావు, కార్యదర్శి వేముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాదికల్పనే ప్రభుత్వ ద్యేయం

**(విన్యూస్, బంటుమిల్లి) :** నిరుద్యోగులకు చేయూత అందించాలనే ఉద్యేశ్యముతో అన్ని వర్గాలవారికి సబ్సిడిపై ప్రభుత్వం రుణాలు మంజూరు చేయ్యడం జరుగుతుంది వీటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజాపరిషత్ ప్రత్యేక సలహాదారు పాలడుగుల వెంకటేశ్వరావు అన్నారు.మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కార్పోరేషన్ లేని వర్గాల వారికి సబ్సిడిపా రుణాల కొరకు ఇంటర్వ్యూలు శుక్రవారం నిర్వహించారు. ఈసబ్సిడి రుణాలకు బంటుమిల్లి ఆంద్రాబ్యాంక్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కేడిసి బ్యాంక్,



సప్తగిరి,పెదతుమ్మిడి ఇండియన్‌బ్యాంక్,చిన్న పాండ్రాక స్టేట్‌బ్యాంక్ ఇండియా మేయినేజర్లు లబ్దిదారులను ఇంటర్వ్యూలు చేశారు.ఒకోక్కయూనిట్ ఖరీదు 2లక్షలు కాగ లక్షరూపాయలు సబ్సిడి లక్షరూపాయలు బ్యాంక్‌కు లబ్దిదారుడు జమ చెయ్యాల్సి ఉన్నందున 7యూనిట్లకు 81అప్లికేషన్‌లు పెట్టుకోగా శుక్రవారం 70 మాత్రమే ఇంటర్వ్యూలకు హారైనట్లు ఎమ్.పి.డి.,..ఓ సిహెచ్ కళావతి తెలిపారు.ఈకార్యక్రమంలో జన్మభూమి కమిటి సభ్యులు దాసరికరుణ జ్యోతి,ఎమ్.డి బాజా,బల్లా శ్రీను,కొండలరావు,దివ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**(విన్యూస్, బంటుమిల్లి) :** ఈనెల 9తేదిన అర్తమూరు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన దింటకుర్తి సాంబయ్య కుటుంబాకి యగ్ ఇండియన్ వారు 30 వేల రూపాయల నగదుతో పాటు 50కేజిల బియ్యాన్ని బాదితులకు అందించారు. అలాగే గ్రామ ప్రముఖుడు రాయపరెడ్డి ప్రకాషరావు చొరవతో మరికొంత మంది సహకారంతో 40 వేల రూపాయలు ఆర్ధిక సహాయ్యాని సాంబయ్యకు అందించారు.ఈకార్యక్రమంలో రాయపరెడ్డి రాజేంద్ర,సి.హెచ్ పూర్ణచందరావు,సిహెచ్ మణికంఠ కె,నాగరాజు,కె నాగబాబు, పి.మల్లిఖార్జునరావు, డి.చక్రదర్,సి.సి. హెచ్ శివశంకర్ గ్రామస్తులు రాయపురెడ్డి నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# ఆలయ దర్మకర్త శర్మ మృతి



**(విన్యూస్, బంటుమిల్లి) :** బంటుమిల్లి గ్రామంలో ఉన్న శ్రీగంగా పార్వతీ సమేత చంద్రమౌళేశ్వర స్వామివారి దేవస్థాన ధర్మకర్త జోశ్యుల సీతారామశాస్త్రి(61)గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో మృతి చెందారు.శాస్త్రి మృతదేహాన్ని స్వగ్రామం బంటుమిల్లి నివాసాకి తీసుకువచ్చారు.శాస్త్రి మృతదేహాన్ని సీనియర్ పాత్రికేయుడు ఎన్.ఎస్.వి ప్రసాద్, మల్లిఖార్జున శర్మ, టి.డి.పి వై.యస్.ఆర్, సి.పి,సి.పి.యం,సి.ఐ.టి.యూ ప్రజాసంగాల నాయకులు ఆయన బౌతిక కాయాన్ని సంధర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.గ్రామంలో విద్యుత్ షాపులను మూసివేసి కార్మికులు అందరూ విదులను భహిష్కరించారు.

# సకాలంలో జీతాలు ఇవ్వండి -తాత్కాలిక పారిశుద్య సిబ్బంది

**(విన్యూస్, భద్రాద్రికొత్తగూడెం) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతి సామాన్యుడికి కార్పోరే ట్ స్థాయి వైద్యం అందాలనే దృక్పథంతో ఆసుపత్రుల పై ప్రత్యేక దృష్టి సాదిస్తున్నప్పటికి ప్రభుత్వ ఆసుపత్రులలో కాంట్రాక్ట్ పై పనిచేస్తున్న పారిశుద్య వర్కర్స్‌ను చిన్న చూపుచూస్తుందనే భావన వ్యక్తం చేస్తున్నారు వివరాలలోకి వెళితే కాంట్రాక్ట్ పద్దతి పై పని చేస్తున్న ప్రభుత్వఆసుపత్రు ల పారిశుద్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సిబ్బందికి జీతాలు సకాలంలో అందడం లేదని 2 నెలలకొకసారి 1 నెల జీతం ఇస్తున్నారని గత ఏడాది డిశెంబర్ నుండి ఇప్పటివరకు చెల్లించాల్సిన జీతాలు వెంటనే చెల్లించాలని కాంట్రాక్ట్ వేతనం పై పనిచేస్తున్న వారంతా ఆర్థిక స్తోమత లేనివారేనని భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా షుమారు 110 మంది పనిచేస్తున్నారని కార్మికులు తెలిపారు.ఈ విషయమై డా.జనార్దన్ రెడ్డి ని వివరణ అడగగా వేతనాలకు సంబందించిన బడ్జెట్ విడుదల అయిందని 1 నెల జీతం పంపకం జరిగిందని ఇకనుండి ప్రతినెల సకాలంలో జాప్యం లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# ప్రాంగణ ఎంపికల్లో 19మందికి ఉద్యోగాలు




**(విన్యూస్, పొన్నూరు) :** మండల పరిది లోని చింతలపూడి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. విజయ ఎలక్ట్రికల్స్, మానికా మౌల్డింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లకు చెందిన సంస్థల నిర్వాహకులు ఇంటర్వ్యూలను నిర్వహించారు. సుమారు 200మంది వ్రాత పరీక్షకు హాజరయ్యారు. వీరిలో రెండు కంపెనీలకు 19మంది విద్యార్థులు ఎంపికయినట్లు డైరెక్టర్ కెవి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కెవి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కృషి, పట్టుదలతోనే ఏదైన సాధించడం సాధ్యమవుతుందన్నారు. యువత కష్టించి ఉద్యోగాలు సంపాదించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకుని మంచి యువకులుగా పేరు పొందాలని సూచించారు. తమ కళాశాలలో ప్రాంగణ ఎంపికలకు హాజరయ్యే వారికి ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు హెచ్‌ఆర్ సుమిత్‌రాయ్, సీనియర్ జనరల్ మేనేజర్ సత్యకిషోర్, కళాశాల ప్లేస్‌మెంట్ డైరెక్టర్ జె.వి.అనీష్, జి.వేణుగోపాల్, ఈసిఈ డిపార్టుమెంట్ ప్యాకల్టీ గాలి శ్రీనివాసరావు తదితరులున్నారు.

Public Notice
FOR IMMEDIATE RELEASE
Consumers beware of counterfeit products
It is brought to the kind attention of consumers and shop owners that Prakruthika™ a brand under Prakruthika Herbals(OPC) Private Limited has not started manufacturing and marketing of its products and there are rumors of unauthorized distribution of the products bearing our brand name.
Thus consumers are requested to reject any product bearing our brand name and further intimation about our product manufacturing and distribution will be released soon.
Prakruthika™

# శ్రీసిటీలో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ "ఐఆర్ఎంఆర్ఏ టెస్టింగ్ ల్యాబ్" ప్రారంభం



**(విన్యూస్, తడ) :** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ అనుబంధ సంస్థ అయిన ఇండియన్ రబ్బర్ మ్యాన్‌ఫ్యాక్చరర్స్ రీసెర్చ్ అసోసియేషన్ (ఐఆర్ఎంఆర్ఏ) కు సంబంధించిన అధునాతన వస్తు, ఉత్పత్తుల టెస్టింగ్ ల్యాబ్ ను శ్రీసిటీలో ప్రారంభించారు. ఐఆర్ఎంఆర్ఏ ప్రెసిడెంట్, జి ఆర్ పి లిమిటెడ్ ఎండి రాజేంద్ర వి గాంధీ లాంఛనంగా దీనిని ప్రారంభించారు. ఐఆర్ఎంఆర్ఏ డైరెక్టర్ రాజ్ కుమార్, ఇతర కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడారు. అదుతేమైన సౌకర్యాలు, శ్రీసిటీ యాజమాన్యం సహకారం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సులభతర వ్యాపార నిర్వహణ తదితర అంశాలు తమ శాఖను శ్రీసిటీలో ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణమన్నారు. దక్షణ భారతదేశంలోని ఆటోమొబైల్, టైర్, రబ్బర్ ఉత్పాదక రంగాలవారికి తమ శ్రీసిటీ ల్యాబ్ చాలా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. తమ ల్యాబ్ ను శ్రీసిటీలో స్థాపించినందుకు ఐఆర్ఎంఆర్ఏ బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన అభినందనలు తెలిపారు. శ్రీసిటీలో ఇది మొట్టమొదటి కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అన్నారు. ఈ ప్రాంతం ఆటోమొబైల్ హబ్ గా మారుతున్న నేపథ్యంలో శ్రీసిటీలోని ఆటోమొబైల్ పరిశ్రమవర్గాలకు ఐఆర్ఎంఆర్ఏ ఎంతో ప్రయోజనం చేకూర్చగలదని అన్నారు. ఈ ల్యాబ్ లో ప్రస్తుతం 25 కోట్ల పెట్టుబడితో యూనివర్సల్ టెస్టింగ్ మెషిన్ (యు టి ఎం), మూనీ విస్కో మీటర్, మూవింగ్ డై రియో మీటర్ (ఎం డి ఆర్), డిజిటల్ హార్డనెస్ టెస్టర్ వంటి పలు అధునాతన పరికరాలను ఏర్పాటు చేశారు. త్వరలో టైర్ టెస్టింగ్ సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ఇక్కడ ప్రస్తుతం 20 మంది ఉద్యోగులుంటారని, రెండేళ్లలో ఈ సంఖ్య వందకు చేరుకుంటుందని, అలానే వెయ్యి మందికి పరోక్షంగా ఉపాధి లభించగలదని ఐఆర్ఎంఆర్ఏ అధికారి ఒకరు చెప్పారు. గత ఆరు దశాబ్దాలుగా ఐఆర్ఎంఆర్ఏ పరీక్షలు, పరిశోధనలు, రీసెర్చ్ అండ్ ప్రోడక్ట్స్ డెవలప్మెంట్, ట్రైనింగ్ %డ% మ్యాన్పవర్ డెవలప్మెంట్, కన్సల్టెన్సీ సర్వీసెస్ రంగాలలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ సేవలందిస్తోంది. పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుండి పలు గుర్తింపు ధ్రువపత్రాలను ఇది దక్కించుకుంది. దేశంలోని ప్రఖ్యాతిగాంచిన ఆటోమొబైల్ కంపెనీలు, టైర్ల తయారీ కంపెనీలు, అనేక ప్రభుత్వ, ప్రైవేట్ పరిశోధనా సంస్థలు ఐఆర్ఎంఆర్ఏ సేవలు పొందుతున్నాయి.

# ఉషు పోటీలలో పల్నాడు మార్షల్ ఆర్ట్స్ క్లబ్ విద్యార్థుల ప్రతిభ



**(విన్యూస్, పిడుగురాళ్ల) :** ఈ నెల 11వ తేదీన గుంటూరులోని బిఆర్ స్టేడియంలో నిర్వహించిన నాల్గవ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్, జూనియర్ ఉషు పోటీలలో పల్నాడు మార్షల్ ఆర్ట్స్ క్లబ్ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారని మార్షల్ ఆర్ట్స్ క్లబ్ కోచ్ పి మధుసూదనరావు తెలిపారు. ఈ పోటీలలో కె మణికంఠ నాయక్ 60 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు. వి. విజయకుమార్ 75 కేజీల విభాగంలో బంగారు పతకం, బి సీతారామాంజనేయులు 52 కేజీల విభాగంలో రజత పతకం, వి అజయ్ 70 కేజీల విభాగంలో రజతం, ఓ శివకృష్ణ 56 కేజీల విభాగంలో కాంస్యం పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు మార్చి 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు హర్యానలోని కురుక్షేత్రంలో జరిగే జాతీయస్థాయి ఉషు పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరుపున ఎంపికయ్యారని మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోచ్ డిఎంకె వంశీ, ఎపి ప్రసిడెంట్ బి. నరసింహారావు, ఎపి సెక్రటరీ మోహన్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతులమీదుగా ఓబులుకు ఘన సత్కారం



**(విన్యూస్, పిడుగురాళ్ల) :** ఇటీవల కాకినాడలోని నెహ్రూ స్లేడియంలో జరిగిన 13 జిల్లాల రెవెన్యూ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ప్రోగ్రామ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కల్చరల్ పోటీలలో మొదటి బహుమతి సాధించిన ఎస్ ఓబులును జిల్లా కలెక్టర్ కోన శశిధర్ గురువారం ఘనంగా సత్కరించారు. ఈ పోటీలలో పిడుగురాళ్ల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్ ఓబులు శ్రీకృష్ణ వేషదారణతో పద్యములు పాడి అందరి మన్ననలు పొందటమే కాకుండా రాష్ట్రంలో ప్రథమ బహుమతి సాధించిన ఓబులు డిప్యూటీ సిఎం కెఇ కృష్ణమూర్తి చేతులమీదుగా మొదటి బహుమతి అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశిధర్ ఓబులును శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా ఓబులు జిల్లా కలెక్టర్‌కు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులకు, సిబ్బందికి దన్యవాదములు తెలియజేశారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279